ఒక్కేసి పువ్వేసి చందమామ..


కామారెడ్డిలో బతుకమ్మలతో చిన్నారులు


కామారెడ్డిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



సాక్షి, నెట్‌వర్క్: జిల్లాలో బతుకమ్మ వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. శనివారం మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆయా గ్రామాల్లో ఆడి పాడారు. అనంతరం గ్రామాల్లోని చెరువులో నిమజ్జనం చేశారు.




బీబీపేటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు




భిక్కనూరు నగరేశ్వరాలయంలో..


బతుకమ్మతో సన్‌షైన్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు

క్లుప్తంగా

రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక



నస్రుల్లాబాద్: రాష్ట్రస్థాయి క్రీడలకు వెంకట సాయి విద్యానికేతన్ విద్యార్థి ఎంపిక అయినట్లు ప్రిన్సిపాల్ శివకుమార్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి క్రీడల్లో పాల్గొన్న సాయి తేజ 60 మీటర్ల పరుగులో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడన్నారు.

హనుమాన్ ఆలయానికి విరాళం



పిట్లం: మండలంలోని పోతురెడ్డిపల్లి హనుమాన్ ఆలయానికి శనివారం భక్తులు విరాళాలు అందజేశారు. స్థానిక రిచ్ మైండ్ పాఠశాల నిర్వాహకులు కవిత కిషన్ రూ.25 వేలు, కిష్టాపూర్ గ్రామానికి చెందిన టీచర్ నారాయణ రూ.5 వేలు ఆలయ భూదానం కోసం అందజేశారు. నిర్వాహకులు తేజ స్వామి, పూజారి సురేష్ శర్మ పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

బిచ్కుంద(జుక్కల్): బిచ్కుందలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభిస్తున్నట్లు పీసీసీ డెలిగెట్, సీనియర్ నాయకుడు విఠల్‌రెడ్డి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే గంగారాం కార్యాలయాన్ని ప్రారంభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పేదలకు చీరల పంపిణీ



లింగంపేట: లింగంపేటకు చెందిన హైకోర్టు సీనియర్ న్యాయవాది మమ్మద్ మోహిన్ హమ్మద్ ఖాద్రీ సతీమణి ఇస్రత్ ఖాద్రీ శనివారం నిరుపేదలకు చీరలు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన 200 మందికి చీరలు అందజేశారు. మహిళలకు ముఖ్యమైన పండుగ బతుకమ్మ అని, ప్రతీ ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. గత కొన్నేళ్లుగా బతుకమ్మ పండుగకు చీరలు పంపిణీ చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. నెహ్రూన్నిసాబేగం, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు..



దోమకొండ: దోమకొండకు చెందిన పంతులుగారి యాదగిరికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కును శనివారం జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్ అందజేశారు. శంకర్‌రెడ్డి, పాలకుర్తి శేఖర్, నల్లపు శ్రీను, బొర్రెడ్డి నాగరాజ్‌రెడ్డి, కానుగంటి నాగరాజు, రాజిరెడ్డి, కుంచాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

డెంగీ నివారణపై అవగాహన



కామారెడ్డి టౌన్: రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని పీజేఆర్ స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో డెంగీ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ వైద్యుడు హరీశ్‌గౌడ్ అవగాహన కల్పించారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం హోమియో మందులను పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడు సత్యం, రాజనర్సింహారెడ్డి, టి సుధాకర్, నంగునూరు కాశీనాథం, నాగభూషణం, సబ్బని కృష్ణహరి, కృష్ణమూర్తి, కళాశాల కరస్పాండెంట్ గురువేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, హనుమంతరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

బెల్టుషాపుపై దాడి

దోమకొండ: మండలంలోని ముత్యంపేటలో శనివారం రాత్రి అక్రమంగా మద్యం అమ్ముతుండగా పట్టుకున్నట్లు ఎస్సై మురళి తెలిపారు. తమకు అందిన సమాచారం మేరకు గ్రామంలో కిరాణాషాపు నిర్వహిస్తున్న భూమయ్య ఇంటిపై దాడిచేయగా, 28 మద్యం బాటిళ్లు దొరికినట్లు ఆయన పేర్కొన్నారు. వాటిని సీజ్ చేసి కేసు నమోదు చేశామన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు


బీఆర్‌ఎస్‌లో చేరుతున్న నాయకులు

సదాశివనగర్: మండలంలోని మర్కల్ గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే జాజాల సురేందర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. బీఆర్‌ఎస్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై చేరుతున్నట్లు వారు ప్రకటించారు. మోర నర్సారెడ్డి, గొల్ల ప్రకాశ్, దోకూరి నవీన్, కుమ్మరి సతీశ్, సంజీవులు, దొడ్లె చిన్న సంగం, ఏనుగు రవి, సాకలి సతీశ్, నందు, రాజు, రమేశ్‌లతో పాటు మరి కొంత మంది చేరారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

తాడ్వాయి: మండలంలోని చిట్యాలలో బీఆర్‌ఎస్ నాయకుడు జక్కుల గంగారెడ్డి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. శనివారం ఆయన అంత్యక్రియల్లో ఎమ్మెల్యే సురేందర్ పాల్గొని, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

'ఆరు గ్యారంటీలతో అధికారంలోకి కాంగ్రెస్'



భిక్కనూరు : ఆరు గ్యారంటీ పథకాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్ అన్నారు. శనివారం ఆయన మండలంలోని భాగిర్తిపల్లిలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ గ్యారంటీ పథకాలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ గెలిస్తే అమలు చేసే పథకాల గురించి వివరించారు. భీమ్‌రెడ్డి, కర్నాల శ్రీనివాస్, సిద్ధరాములు, సిద్దగౌడ్, బాబు, నర్సింలు, రాజయ్య ఉన్నారు.

ముమ్మరంగా తనిఖీలు


లింగంపేటలో తనిఖీలు చేస్తున్న పోలీసులు

సాక్షి, నెట్‌వర్క్: ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ప్రత్యేక బృందాలు, పోలీసులు ప్రతీ రోజు ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నారు. శనివారం జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్‌ల పరిధిలో వాహనాల తనిఖీ చేపట్టారు. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ధ్రువ పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించారు.


సదాశివనగర్‌లో..


మహారాష్ట్ర సరిహద్దులో..

అగ్నిపథ్‌కు ఎంపికైన యువకులకు సన్మానం



దోమకొండ: దేశరక్షణ కోసం ఆర్మీకి ఎంపికైన యువకులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్ అన్నారు. అగ్నిపథ్, కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన యువకులను శనివారం దోమకొండలో లైఫ్ ఎన్జీవో ఆధ్వర్యంలో సన్మానించారు. ఆర్మీ మాజీ సైనికుడు హరిలాల్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో చాలా మంది యువకులకు ఉచిత శిక్షణ ఇచ్చారన్నారు.

ప్రవళికది ప్రభుత్వ హత్యే


అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

కామారెడ్డి టౌన్ : హైదరాబాద్ అశోక్‌నగర్‌లో ఆత్మహత్య చేసుకున్న ప్రవళికది ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని టీఎస్ఎస్ఎఫ్, టీజేఎస్, బీసీ విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. శనివారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిజ్జన రమేష్ మాట్లాడుతూ.. ప్రవళిక కుటుంబానికి రూ.కోటి పరిహారం చెల్లించాలని, వారి కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. టీఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు కుంబాల లక్ష్మణ్ యాదవ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నీల నాగరాజు తదితరులున్నారు.

నిరుద్యోగులు ఓటుతో గుణపాఠం చెబుతారు

నస్రుల్లాబాద్ : రాబోయే ఎన్నికల్లో ప్రతి నిరుద్యోగి కేసీఆర్‌కు ఓటుతోనే సమాధానం చెబుతారని టీఎస్ఎస్ఎఫ్ కన్వీనర్ పుట్ట భాస్కర్ అన్నారు. శనివారం మండలంలోని మిర్జాపూర్‌లో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం చేసిన తప్పులకు విద్యార్థులు బలి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆరోగ్య సమాజం కోసం కృషి చేయాలి



కామారెడ్డి టౌన్: ఆరోగ్య సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మల్లారెడ్డి నారాయణ ఆస్పత్రి గుండె వైద్య నిపుణుడు ప్రకాష్ అజ్మీరా అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో సంపూర్ణ ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గుండె సంబంధిత వ్యాధి లక్షణాలు, జాగ్రత్తలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. జిల్లా పేషెంట్ ఫోరమ్ ఏర్పాటు చేశారు. వైద్య ఖర్చులో 25 శాతం తగ్గించే ప్రి విలేజ్ కార్డులను పంపిణీ చేశారు.

బీజేపీలో పలువురి చేరిక



మాచారెడ్డి : మండలంలోని అంతంపల్లికి చెందిన పలువురు శనివారం బీజేపీ నియోజక వర్గ ఇన్‌చార్జి కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.. ఓటమి భయంతోనే కేసీఆర్ కామారెడ్డిలో పోటీ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. దళిత, బీసీ బంధుతో గ్రామాల్లో చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పొన్నాల వెంకట్‌రెడ్డి, తోట బాల్‌రాజు, నర్సింహచారి, బూస సురేష్, శ్రీనివాస్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, బాల్‌చంద్రం, అనిల్, శ్రీనివాస్‌చారి, నర్సింలు ఉన్నారు.

చెరువు తూములకు బుంగలు


ఊర చెరువు తూము వద్ద బుంగ

నిజాంసాగర్ : మండలంలోని జక్కాపూర్ శివారులోని చేపల చెరువుతో పాటు ఊర చెరువు తూములకు బుంగలు పడి సాగు నీరు వృథా అవుతుంది. రెండు చెరువుల కింద 115 ఎకరాల ఆయకట్టు ఉంది. చెరువుల తూముల ద్వారా సాగు నీరు వృథాగా వెళ్తుండటంతో యాసంగి పంటలు సాగు చేసేది ఎలా అంటూ రైతులు వాపోతున్నారు. చేపల చెరువు మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేసినా పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. తూములు మరమ్మతులకు నోచుకోకపోవడంతో నీరు ఖాళీ అయింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



బాన్సువాడ రూరల్: రానున్న ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ నాయకులు కాసుల రోహిత్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఆయన మండలంలోని హన్మాజీపేట్‌లో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం చేపట్టి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ, రైతులతో పాటు కౌలురైతులకు, రైతుకూలీలకు ప్రతిపంటకు ఎకరాకు రూ.15వేలచొప్పున రైతు భరోసా అందిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు గణేశ్, రంగరిగారి సంజీవ్, వెంకాగౌడ్, ఫారుఖ్, ఆకుల నారాయణ, రాములు, చందర్, సతీష్‌గౌడ్, శ్రీనివాస్, ప్రభాకర్, బండి సాయిలు, విఠల్‌పటేల్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే హన్మంత్‌సింధే

బిచ్కుంద : క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందని ఎమ్మెల్యే హన్మంత్ సింధే అన్నారు. శనివారం బిచ్కుందలో క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని జెండా ఊపి పోటీలు ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ యువకులు అన్ని రంగాల్లో రాణించి పేరు ప్రతిష్టలు పొందాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంత యువతలో నైపుణ్యాలు వెలికి తీయడానికి ప్రభుత్వం ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగాణాలు ఏర్పాటు చేసిందన్నారు. టోర్నమెంట్‌లో జుక్కల్, బాన్సువాడ నియోజకవర్గాల మండలాల నుంచి టీంలు పాల్గొన్నాయి. ఎంపీపీ అశోక్ పటేల్, వైస్ ఎంపీపీ రాజు పటేల్, మాజీ ఏఎంసీ చైర్మన్ నాల్చర్ రాజు, వెంకట్‌రావు, మల్లికార్జున్, సిద్రాం, సొసైటీ చైర్మన్ బాలు, ముజాహిద్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

రామాలయ వార్షికోత్సవం



నిజాంసాగర్ : దేవుణి అనుగ్రహంతోనే దైవ కార్యం సాధ్యమవుతుందని జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ సింధే అన్నారు. శనివారం జుక్కల్ మండలం కంఠాలిలో రామాలయ వార్షికోత్సవం నిర్వహించారు. ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. నాయకులు నీలుపటేల్, శివానంద్‌పటేల్, సాయాగౌడ్, గంగాధర్ తదితరులు ఉన్నారు.

హనుమాన్ ఆలయంలో పూజలు



పిట్లం : మండలంలోని పోతురెడ్డిపల్లి హనుమాన్ ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం ఆవరణలో రుద్ర హోమం చేశారు. అనంతరం భక్తుల కోసం అన్నదానం చేశారు.

సలాబత్‌పూర్‌లో..



మద్నూర్: మండలంలోని సలాబత్‌పూర్ హనుమాన్ ఆలయంలో శనివారం భక్తులతో సందడిగా మారింది. శనివారం అమావాస్య రావడంతో మండలంతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దు గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు విజయ్, అరవింద్, శైలేంద్ర మహరాజ్ పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు.

శబరిమాత ఆశ్రమానికి వచ్చిన భక్తులు

తాడ్వాయి : తాడ్వాయిలోని శబరిమాత ఆశ్రమంలో స్వచ్ఛంద సేవ చేయడానికి శనివారం ఎండ్రియాల్ గ్రామానికి చెందిన 15మంది మహిళ భక్తులు తరలి వచ్చారు. వారు మాట్లాడుతూ ప్రతి రెండో శనివారం ఆలయానికి వచ్చి అన్నదాన కార్యక్రమంతో పాటు, ఇతర సేవా కార్యక్రమాల్లో పాల్గొంటామన్నారు. మణెమ్మ, శాంతాబాయి, భారతి, లక్ష్మి, గంగమణి తదితరులు ఉన్నారు.

నేటి నుంచి దేవి నవరాత్రి ఉత్సవాలు

- ముస్తాబైన దుర్గామాత మండపాలు


మద్నూర్‌లో మండపానికి తరలుతున్న అమ్మవారు

సాక్షి, నెట్‌వర్క్ : దేవి నవరాత్రి ఉత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయి. శరన్నవరాత్రి ఉత్సవాల కోసం ఆయా గ్రామాల్లో మండపాలను సిద్ధం చేస్తున్నారు. వివిధ రకాల సెట్టింగ్‌లతో ఆకట్టుకునే విధంగా మండపాలను తీర్చిదిద్దారు. ఆదివారం అమ్మవారు మండపాల్లో కొలువుదీరనున్నారు.


తాడ్వాయిలో ముస్తాబైన మండపం


సదాశివనగర్‌లో..

ఘనంగా పెద్దల అమావాస్య


దేవునిపల్లిలో మటన్ షాపుల వద్ద ప్రజలు

తాడ్వాయి/కామారెడ్డి రూరల్/సదాశివనగర్: పెద్దల అమావాస్యను శనివారం జిల్లాలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. వివిధ వంటకాలను తయారు చేసి పెద్దలకు నైవేద్యంగా పెట్టారు. ఆయా గ్రామాల్లోని పూజరులు, జంగమయ్యలకు బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా మటన్, చికెన్ దుకాణాలు ప్రజలతో కిక్కిరిసిపోయాయి. దేవునిపల్లిలో రోడ్డు పక్కనే మటన్ షాపులు ఉండడంతో కొనుగోలు కోసం వచ్చిన ప్రజలు తమ వాహనాలను కామారెడ్డి- నిజాంసాగర్ రోడ్డుపై నిలపడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

కార్యవర్గం..

ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ వెల్ఫేర్ సొసైటీ..



కామారెడ్డి టౌన్ : ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ వెల్ఫేర్ సొసైటీ జిల్లా కమిటీని శనివారం కామారెడ్డిలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రమేష్, కార్యదర్శిగా రమేష్, యాసుఫ్, కోశాధికారిగా భాస్కర్‌రావు, ఉపాధ్యక్షుడిగా కృష్ణ, సహాయ కార్యదర్శిగా ఖదీర్, సలహాదారులుగా యూసుఫ్‌బాయ్, ఫరీద్, బాబా, రమేష్, ముస్తాక్, సుధాకర్, ఆర్గనైజర్‌లుగా సాయిరెడ్డి, షాకీర్, అహ్మద్, శ్రీనివాస్, దశరథ్, నర్సింలును ఎన్నుకున్నారు.

మున్నూరు కాపు సంఘం కార్యవర్గం..



బీబీపేట : మున్నూరు కాపు సంఘం మండల కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సుతారి శేఖర్, ఉపాధ్యక్షుడిగా గెల్లు లింగం, ప్రధాన కార్యదర్శిగా మన్నె శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు.